క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



కురవి: పోలీసుల ఆధ్వర్యంలో వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మండలకేంద్రంలో మహబూబాబాద్ డీఎస్పీ రమణబాబు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ రమేష్, ఎస్సై రాము పాల్గొన్నారు.

విరాళం అందజేత

గార్ల: మండలంలోని కొత్తతండాలో గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ నూతన ఆలయ నిర్మాణానికి దక్షిణమధ్య రైల్వే విశ్రాంత ఐఆర్‌టీఎస్ భూక్యా కస్నానాయక్ రూ.25వేల చెక్కును ఆలయ పూజారి ఠాకర్‌కు అందజేశారు. భూక్యా హరినాయక్, ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ తునగర్ విజయ్, లచ్చు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ యజ్ఞం

మహబూబాబాద్ రూరల్ : అమావాస్య సందర్భంగా జిల్లా కేంద్రంలోని హనుమంతునిగడ్డ ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం హనుమాన్ యజ్ఞం పూజలను వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు దాసరోజు సందీప్ శాస్త్రి ఆధ్వర్యంలో సహ అర్చకులు భక్తులచే యజ్ఞం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అంజన్నను దర్శించుకుని పూజలు చేశారు.

మొక్కలను రక్షించుకోవాలి



మరిపెడ రూరల్ : వేసవి తాపం నుంచి నర్సరీల్లోని మొక్కలను రక్షించుకోవాలని ఎంపీఓ పూర్ణచందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆనెపురంలోని నర్సరీని ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం నర్సరీల పర్యవేక్షణ చేపట్టి నీటిని పంపిణీ చేసేలా చూడాలని సిబ్బందికి సూచించారు.

అన్నదానం

కేసముద్రం: స్థానిక ఆర్యవైశ్యభవన్‌లో అమావాస్య సందర్భంగా సంఘం మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన, మండల అధ్యక్షుడు తొనుపునూరి వెంకటేశ్వర్లు, కార్యదర్శి కూరెల్లి సతీష్, బచ్చు లక్ష్మీనారాయణ, బచ్చు పరమేశ్వర్, రమేష్, జగదీష్, వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, గిరిధర్, తదితరులు పాల్గొన్నారు.

బేడ బుడగ జంగాల అభివృద్ధికి కృషి చేయాలి



చిన్నగూడూరు: బేడ బుడగ జంగాల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను దంతాలపల్లికి చెందిన జంగాల నాయకులు కోరారు. గురువారం మండలంలోని ఉగ్గంపల్లిలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జంగాల నాయకులు అల్లం చంద్రశేఖర్, రామరాజు, అల్లం రాంనర్సయ్య, చర్ల లక్ష్మణ్, బాలకృష్ణ, సాగర్, వెంకన్న, రెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

దంతాలపల్లి: మండలకేంద్రంలో ఈ నెల 23న శ్రీ బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే పద్మశాలీ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా సెక్రటరీ అంకం సోమేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో వివిధ గ్రామాలు తిరుగుతూ,ఆత్మీయ సమ్మేళనం కరపత్రాలు పంచి ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో పద్మశాలీ దంతాలపల్లి మండల అధ్యక్షులు జనార్దన్, ప్రధాన కార్యదర్శి మిట్టకొల్ల సత్యనారాయణ, తెలిక భిక్షం, తెలిక మాణిక్యం పాల్గొన్నారు.

మందుబాబులకు అడ్డాగా పార్కు..

డోర్నకల్: మండల కేంద్రంలోని అంబేడ్కర్ నగర్‌లోని బృహత్ పట్టణ ప్రకృతి వనం మందుబాబులకు అడ్డాగా మారింది. ప్రతి రోజూ రాత్రి సమయంలో మందుబాబులు పార్కులో ఏర్పాటు చేసిన బెంచీలపై కూర్చుని మద్యం సేవిస్తున్నారు. మద్యం సీసాలు, తినుబండారాల వ్యర్థాలు పార్కులో పడేస్తుండడంతో వాకింగ్ వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారు.

వీఓఏలను ప్రభుత్వం గుర్తించాలి

● సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాములు



నెహ్రూసెంటర్ : మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వంగూరి రాములు

నెహ్రూసెంటర్ : ఐకేపీ వీఓఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వంగూరి రాములు అన్నారు. వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక ఏళ్లుగా చాలిచాలనీ వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్నారన్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, వీఓఏలు నాగన్న, సుధాకర్, పవన్, లలిత, రాజు, కవిత, శశికళ, ఉమా, తులసీ, శిరీష, అక్బర్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతల సంఘీభావం

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మహబూబాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఓఏలు చేస్తున్న సమ్మెకు గురువారం కాంగ్రెస్ నేతలు సంఘీభావం తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు భూక్య మురళీనాయక్, డీసీసీ ఉపాధ్యక్షులు నీరుటి లక్ష్మినారాయణ, నాయకులు సుదర్శనాచారి, చలమల నారాయణ, వీరన్న, నారాయణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం: సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేపట్టిన వీఓఏ ల సమస్యలను పరిష్కరించాలని భద్రాద్రి జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. బయ్యారం బస్టాండ్ సెంటర్‌లో వీఓఏలు నిర్వహిస్తున్న నిరవధిక దీక్ష శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు వెంకటేశ్వర్లు, వెంకన్న, వెంకటరమణ, ఎంపీటీసీ సోమేష్, మద్దతుదారులు నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, భద్రయ్య, సత్తిరెడ్డి, రామారావు, రమేష్, శ్రీను, పాల్గొన్నారు.

గూడూరు: ఐకేపీలో పనిచేస్తున్న వీఓఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె గురువారం నాటికి 4వ రోజుకు చేరుకుంది. వారికి పలు సంఘాలు, నాయకులు మద్దతు పలికారు.

గార్ల: గ్రామ దీపికల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలకేంద్రంలో గ్రామదీపికలు చేపట్టిన సమ్మె గురువారం 4వ రోజుకు చేరుకుంది. ఈ నిరాహార దీక్షను సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాసరావు ప్రారంభించి మాట్లాడారు. దీక్షలో గ్రామదీపికలు కందుల శోభారాణి, బోళ్ల ఉమ, వినోద, అనిత, అరుణ, జ్యోతి, లక్ష్మి, రమ, మౌనిక, సునీత, చంద్రకళ, శారద పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి



యూత్ నూతన కమిటీ ప్రతినిధులతో మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు: ముస్లీం, మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తొర్రూరు బీఆర్‌ఎస్ మండల ముస్లిం యూత్ కమిటీ ప్రతినిధులు గురువారం పాలకుర్తిలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. కమిటీ నూతన మండల అధ్యక్షునిగా ఎన్నికైన షేక్ సలీం, ఇతర సభ్యులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. మంత్రి మాట్లాడుతూ మైనార్టీల కోసం గత 9 ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వం రూ.12 వేల కోట్లు ఖర్చు చేసిందని వివరించారు. ముస్లీం, మైనార్టీలకు 204 గురుకులాలను ఏర్పాటు చేసామన్నారు. ప్రతి నియోజకవర్గంలో మజీద్, ఈద్గాల నిర్మాణం, మరమ్మతులకు ప్రభుత్వం చేయూతనందిస్తుందన్నారు. కార్యక్రమంలో ముస్లిం ప్రతినిధులు బషీర్, సాబీర్, వహీద్, సాజిద్, అసిఫ్, సైదావళి, అస్మద్‌ఖాన్, రిజ్వాన్, సద్దాం, ఖలీల్, ముసాబ్, ఫిరోజ్‌లు పాల్గొన్నారు.

దాక్షాయనికి మంత్రి ఘన నివాళి



బాలిక చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సత్యవతి, ఎంపీ కవిత, ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ రూరల్: మండలంలోని కోట్యాతండ జీపీకి చెందిన రిటైర్డ్ ఎస్పీ తేజావత్ వెంకన్న, ఇందిర దంపతుల కుమార్తె దాక్షాయని (సోను) (9) గుండెజబ్బుతో బాధపడుతూ ఈ నెల 10న మృతి చెందింది. విషయం తెలుసుకున్న గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్, మానుకోట ఎంపీ మాలోతు కవిత, డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ గురువారం హాజరై చిన్నారి దాక్షాయని చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విశ్రాంత ఎస్పీ కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ గుగులోతు అరుణరాంబాబు, జెడ్పీటీసీ తేజావత్ శారద రవీందర్‌నాయక్,ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకన్న, వేణుగోపాల్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, సర్పంచ్ పూరి, ఉన్నారు

సంప్రదాయాలకు సీఎం కేసీఆర్ పెద్దపీట



డోర్నకల్: కానుకలు పంపిణీ చేస్తున్న చైర్మన్ వీరన్న



బయ్యారం: దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

డోర్నకల్: తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నారని స్థానిక మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న తెలిపారు. స్థానిక రైల్వే ఫంక్షన్‌హాల్‌లో గురువారం రంజాన్ సందర్భంగా ముస్లింలకు రంజాన్ కానుకల పంపిణీ, ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో అన్ని మతాల పండుగలకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నున్నా రమణ, తహసీల్దార్ స్వాతిబిందు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ కోటిలింగం, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్, మసీదు కమిటీ చైర్మన్ ఎస్‌కె రజాలి, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం: ప్రభుత్వం సరఫరా చేసిన రంజాన్ దుస్తులను గురువారం మండల కేంద్రంలో ఎంపీపీ చేపూరి మౌనిక పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, సర్పంచ్ కోటమ్మ, మండల కో–ఆప్షన్ సభ్యుడు బాబా పాల్గొన్నారు.

బీజేపీ నుంచి బహిష్కరణ

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లాలోని బీజేపీ పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పైండ్ల శ్రీనివాస్‌ను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ గురువారం తెలిపారు. శ్రీనివాస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు, నేటి నుంచి ఆరేళ్ల పాటు బహిష్కరించడం జరిగిందన్నారు. బీజేపీకి శ్రీనివాస్‌కు ఎటువంటి సంబంధం లేదన్నారు. ఈ విషయాన్ని పార్టీ కార్యకర్తలు నాయకులు గమనించాలని కోరారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

చిన్నగూడూరు: అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని ఎస్సై సంతోష్ అన్నారు. కొందరు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని పక్కా సమాచారంతో గురువారం మండల కేంద్రం శివారులోని ఆకేరు వాగు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఇసుక రవాణా జరుగకుండా జేసీబీ యంత్రంతో కంధకాలను ఏర్పాటు చేశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని తెలిపారు.

కంటి వెలుగు పథకం ఓ అద్భుతం



మరిపెడ రూరల్ : శిబిరాన్ని ప్రారంభిస్తున్న నూకల

మరిపెడ రూరల్: పేద ప్రజల అంధత్వ నివారణకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం ఓ అద్భుతమని బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని పురుషోత్తమాయగూడెం జీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెండో విడుత కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శిబిరాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైద్యులు సతీష్, అఖిల, మహేష్, దివ్య ఏఎన్‌ఎంలు రాములమ్మ, శ్రీదేవి, గ్రామ కార్యదర్శి శ్రీలత, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'తో పేదలకు లబ్ధి

డోర్నకల్: ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలతో పేదలకు లబ్ధి చేకూరుతుందని బడావో బంజారా ప్రాజెక్ట్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ లాల్‌సింగ్ లాజరస్ అన్నారు. మున్సిపాలిటీ 5వ వార్డు పరిధిలోని సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో నిర్వహించిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం సందర్శించి ఆయన సతీమణి పూలాబాయితో కంటి పరీక్షలు చేయించుకున్నారు. క్యాంప్ మెడికల్ అధికారి డాక్టర్ కనకదుర్గ, డాక్టర్ ప్రియాంక, సూపర్‌వైజర్ శారద, తదితరులు పాల్గొన్నారు.

'డబుల్ ' ఇళ్లు మంజూరు చేయాలి



గూడూరు : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రజాపంథా నాయకులు

గూడూరు/బయ్యారం/పెద్దవంగర/దంతాలపల్లి/గంగారం: ప్రభుత్వం అర్హులందరికీ డబుల్‌బెడ్ రూం ఇళ్లు మంజూరు చేస్తూ, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమంది నిరుపేదలు పాలిథీన్ కవర్లు కప్పుకొని జీవనం కొనసాగిస్తున్నారన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ నెల 24న జిల్లా కేంద్రంలో జరిగే ఆందోళన కార్యక్రమానికి నిరుపేదలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బయ్యారం, పెద్దవంగర, దంతాలపల్లి, గంగారం తహసీల్దార్లు అశోక్‌కుమార్, రమేష్, రమేష్‌బాబులకు వినతిపత్రాలు అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో అడ్డూరి బ్రహ్మచారి, యాకయ్య, బయ్యారం పార్టీ డివిజన్ కార్యదర్శి జగ్గన్న సూర్యం, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా కార్యదర్శి ఇరుగు అనిల్ మురళి, వెంకటయ్య, ప్రశాంత్, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా సబ్ డివిజన్ కార్యదర్శి చింత నవీన్ అన్నారు. పూల్ సింగ్, మల్లేష్, యాదగిరి, రాజేశ్వరరెడ్డి, యు.రాములు, ఎస్ యాకయ్య ,కె వెంకన్న, మల్లయ్య, పుల్లయ్య, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంద గంగారం, కొత్తగూడ మండలాల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్. రంగయ్య, భిక్షం, జోగ రామయ్య, నాగేశ్వర్‌రావు, పాల్గొన్నారు.

బాలికల భద్రతకు షీ టీం భరోసా



మాట్లాడుతున్న ఎస్సై సునంద

మహబూబాబాద్ అర్బన్: బాలికల, మహిళల భద్రతకు షీ టీం భరోసా కల్పిస్తుందని షీ టీం ఎస్సై ఐ.సునంద అన్నారు. స్థానిక మోడల్ స్కూల్ సీసీఎస్ సీఐ మహిళా పోలీసుల ఆధ్వర్యంలో గురువారం మానవ అక్రమ రవాణా, ఉమెన్ సెఫ్టీ, క్యూర్ కోడ్, సైబర్ సేఫ్టి, ఫోక్సో చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారిన సాంకేతిక పరిజ్ఞానంతో కొందరు ఆకతాయిలు ఫేస్‌బుక్, ట్విట్టర్ లాంటివి ఉపయోగించి బాలికలను, మహిళలను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఆకతాయిల ఆటలను అరికట్టగానికి పోలీస్ శాఖ ప్రత్యేకంగా షీ టీంను ఏర్పాటు చేసిందన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్‌లతో జాగ్రతగా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై ఆనందం, కానిస్టేబల్ అరుణ, రమేష్, పార్వతి, సుప్రజ, భరోసా టీం లీగల్ అడ్వైజర్ సాహితి, వైస్ ప్రిన్సిపాల్ నాగేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం



చెక్కులను అందజేస్తున్న ఐలయ్య

పెద్దవంగర: సీఎం సహాయనిధి పేదల పాలిట వరమని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మండల కేంద్రంలో మండలంలోని రెడ్డికుంట తండాలో ఎంపీటీసీ బానోతు రవీందర్ నాయక్‌తో కలిసి గురువారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మకల్లు, కొరిపల్లి, కాన్వాయిగూడెం, మోత్యాతండా, రెండికుంట తండాలకు రూ. 3.45 లక్షలు విలువ చేసే 8 చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నెహ్రూనాయక్, కనుకుంట్ల వెంకన్న, శ్రీరాం సంజయ్, మోత్యతండా సర్పంచ్ ధరావత్ బీమానాయక్, కాసాని హరీష్, కుమార్, గంగాధర్, భూక్యా దస్రు, వెంకట్రామయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

చర్చి, మసీదుల్లో ప్రార్థనలు

మహబూబాబాద్ రూరల్ : టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా టీడీపీ మహబూబా బాద్ పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని మరనాత చర్చి, ఈదులపూసపల్లి ఇమాంషావలి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రామచందర్ రావు, కార్యదర్శి ప్రేంచంద్ వ్యాస్, రాష్ట్ర నాయకులు ఎండీ. ఇమాం, నియోజకవర్గ ఇన్‌చార్జ్ సునీతమంగీలాల్,అర్బన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, డోర్నకల్ ఇన్‌చార్జ్ వెంకటేష్ నాయక్, ఎంపీటీసీ రామచంద్రమ్మ, పాల్గొన్నారు.

అన్నదానంతో భగవంతుడి అనుగ్రహం

మహబూబాబాద్ రూరల్ : అన్ని దానాల కెల్లా అన్నదానం శ్రేష్ఠమైందని, పేదల కడుపు నింపడం భగవంతునికి సేవ చేయడమేనని ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్ట్రారు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు హరికోట్ల రవి అన్నారు. పట్టణానికి చెందిన సీనియర్ డాక్యుమెంట్ రైటర్ రావనబోయిన ప్రకాశ్ తండ్రి సంస్మరణార్థం శ్రీ భక్తమార్కండేయ శివాలయంలో గురువారం భక్తులకు మహా అన్నదానం ఏర్పాటు చేశారు.

కేసీఆర్ పాలనలోనే సంక్షేమ పథకాలు

మరిపెడ: సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ అన్నారు. స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నంబర్‌వన్ గా నిలిచిందన్నారు. సమావేశంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

బీరువా అందజేత

కేసముద్రం: ఇనుగుర్తి జెడ్పీఎస్ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థి ఓరుగంటి శంకర్ తన తండ్రి మల్లయ్య జ్ఞాపకార్థంగా గురువారం రూ.15వేల విలువైన బీరువాను అందజేశారు. హెచ్ఎం బత్తిని రాజేందర్, పీఈటీ కొమ్ము రాజేందర్, పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాలి

మరిపెడ: ప్రభుత్వ భూముల్లో ఇల్లు కట్టుకున్న ప్రజలు 58, 59 జీఓల కింద క్రమబద్ధీకరణకు మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్ కోరారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 2020 జూన్ 2కు ముందు ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మించుకున్న వారు మాత్రమే క్రమబద్ధీకరణకు అర్హులని స్పష్టం చేశారు. గతంలో తిరస్కరణకు గురైన వారు కూడా తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ నెల 30 వరకు గడువు ఉందని వివరించారు.

అక్రమ రవాణాను అరికట్టాలి



మహబూబాబాద్: మున్సిపాలిటి పరిధిలో జరుగుతున్న అక్రమ మొరం రవాణాను అరికట్టాలని సీపీఐ మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారధిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం మున్సిపల్ డీఈ సీహెచ్ ఉపేందర్, ఏఈ సురేష్‌కు ఆయన వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణాలకు రోడ్ల నిర్మాణాలకు మొరం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అక్రమంగా మట్టి గుట్టను తవ్వి వేరే ప్రాంతాలకు ఎక్కువ డబ్బులకు రవాణా చేస్తూ డబ్బులు దండుకుంటున్నారు. సంబంధిత అధికారులు ఆ అక్రమ రవాణాను అరికట్టాలని డిమాండ్ చేశారు.

మెరుగైన వసతుల కల్పనకు కృషి

డోర్నకల్: సీఎస్ఐ పరిధిలోని శ్మశాన వాటికల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని డోర్నకల్ అధ్యక్ష మండల పీఠాధిపతి రెవ. కోడిరెక్క పద్మారావు తెలిపారు. స్థానిక కిరీటాపురం గ్రేవ్ యార్డులో ఖమ్మంకు చెందిన కార్పొరేటర్ బీజీ క్లెమెంట్, పుష్పలత దంపతులు పుష్పలత సోదరి కె.స్వర్ణచంద్రకళ జ్ఞాపకార్థం గ్రేవ్ యార్డ్‌లో ఓపెన్ స్టేజీ నిర్మించారు. గురువారం గ్రేవ్ యార్డులో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం పద్మారావు ఓపెన్ స్టేజిని ప్రారంభించారు.

విద్యార్థులతో పనులు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాల గుమ్మూడూరులో కిచెన్‌షెడ్‌కు నూతన గది నిర్మాణమవుతుంది. ఈ క్రమంలో ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులతో నూతన గదికి నీళ్లను కొట్టమని చెప్పారని విద్యార్థులు తెలుపుతున్నారు. ఈ విషయం వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొట్టడంతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గతంలో కూడా ఈ పాఠశాల హెచ్ఎం ప్రవర్తనతీరు సరిగా లేకపోవడం, ఆ పాఠశాలో సరిగ్గా ఉండకపోవడంతో డీఈఓ తనిఖీకి వెళ్లినప్పుడు లేకపోవడంతో షోకాజ్ నోటీసులను అందజేశారు. అయినా ఆ హెచ్ఎంకు మార్పు రాలేదు. జిల్లా విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. నూతనంగా వచ్చిన డీఈఓ కూడా తనిఖీ సరిగ్గా నిర్వహించడం లేదని విద్యార్థి సంఘాల నాయకులు వాపోతున్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

నెల్లికుదురు: ఓ మహిళ మనస్థాపం చెంది పురుగుల మందుతాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. దొంతుల వెంకన్న, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని 102 సర్వేనంబర్‌లో మా కాస్తులో ఉన్న వ్యవసాయ భూమి మండల కేంద్రానికి చెందిన ఇతరుల పేరుమీదకు వెళ్లిందన్నారు. మూడు నెలల నుంచి మా పేరుమీదకు మార్చాలని ప్రాధేయపడుతూ వచ్చారు. గురువారం స్థానిక విశ్రాంతి భవనంలో పెద్దల సమక్షంలో సదరు వ్యక్తిని పిలిపించారు. పెద్దలు చెప్పినా వినలేదని భార్యాభర్తలు ఇద్దరు మా భూమి మాకు చేయించాలని బతిమిలాడినా ఒప్పుకోలేదన్నారు. దీంతో మనస్థాపం చెందిన అయిలమ్మ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. చికిత్స నిమిత్తం తొర్రూర్‌లోని ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. పోలీసులను వివరణ కోరగా మాకు ఫిర్యాదు అందలేదన్నారు.

విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి

తొర్రూరు రూరల్: విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి చెందిన ఘటన గురువారం మండల పరిధిలో చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన రైతు దార దేవేందర్‌రావు మడిపల్లి శివారులో వ్యవసాయ క్షేత్రంలో ఎద్దును మేపుతుండగా ట్రాన్స్‌ఫార్మర్ తీగ తగిలి విద్యుత్ షాక్‌కు గురై పశువు అక్కడికక్కడే మృతి చెందింది. దీని విలువ రూ.50 వేల వరకు ఉంటుందన్నారు. పశువైద్యాధికారి డాక్టర్ వెంకన్న సందర్శించి పంచనామా నిర్వహించారు.

షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం

డోర్నకల్ : స్థానిక మెయిన్ రోడ్డులోని స్థానిక వెంకటకృష్ణ జ్యువెలరీ షాపులో బుధవారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి ఏసీ మిషన్‌పాటు సీలింగ్, ఇతర గృహోపకరణాలు కాలిపోయాయి. లక్ష రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందని యజమాని రాధాకృష్ణ తెలిపారు.

అవార్డు దక్కడంలో తెలంగాణ భేష్



ఉపాధి పనులు పరిశీలిస్తున్న యాకయ్య

మరిపెడ రూరల్: పల్లెల్లో ప్రగతి సాధించి అత్యధికంగా అవార్డులు దక్కించుకున్న తెలంగాణ రాష్ట్రం దేశంలోనే భేష్ అని ఈజీఎస్ స్టేట్ కౌన్సిలర్ సభ్యుడు అందే యాకయ్య అన్నారు. మండలంలోని తానంచర్లలో చేపట్టిన ఉపాధి హామీ పనులను సర్పంచ్ దిగజర్ల శ్వేతఝాన్సీతో కలిసి ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో కలిసి కొద్ది సేపు కూలీ పనులు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని తెలంగాణకు ఎక్కువ అవార్డులు రావడం గ్రామీణ ఉపాధి హామీ పథకం పల్లె ప్రగతి కార్యక్రమాలకు ఎంతగానో ఉపయోగపడ్డదన్నారు. పని ప్రదేశంలో కనీసం నాలుగు గంటలు పని చేస్తేనే ప్రభుత్వం మీకు కేటాయించిన రూ.272 కూలీ గిట్టుబాటు అవుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక, ఇన్‌చార్జ్ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీకాంత్, సీత వెంకన్న, కూలీలు పాల్గొన్నారు.

ఎంఈఓ పర్యవేక్షణ కరువు

మరిపెడ రూరల్ : మండల విద్యాశాఖ అధికారి పుల్‌చంద్ పర్యవేక్షణ లేకపోవడంతో ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని ఎస్ఎఫ్ఐ నాయకులు పెద్దబోయిన వీరబాబు ఆరోపించారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలలను ఆయన సందర్శించారు. మండలంలోని లక్ష్మాతండ జీపీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల ఉదయం 10 గంటలకే తాళం వేసి ఉండడంతో ఆయన విస్మయానికి గురయ్యారు. వెంటనే పాఠశాల హెచ్ఎం రజితకు ఫోన్ చేసి పాఠశాలకు తాళం వేసి ఉన్న విషయాన్ని తెలుసుకోగా, తాను సెలువులో ఉన్నానని, మరో టీచర్‌ను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారన్నారు. ఈ విషయాన్ని జిల్లా డీఈఓకు ఫిర్యాదు చేసినట్లు వీరబాబు తెలిపాడు. ఇప్పటికైనా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులు, కలెక్టర్‌ను ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు.